క్లుప్తంగా

మోదకొండమ్మతల్లి జాతర నేడు


రంగులతో ముస్తాబైన అమ్మవారు

రావికమతం: మేడివాడలో మోద కొండమ్మతల్లి జాతర ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి, అమ్మవారి విగ్రహానికి రంగులు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మేడివాడ కోఆపరేటివ్ సొసైటీ త్రిమెన్ కమిటీ కన్వీనర్ కుంచంగి కోటేశ్వరరావు శనివారం కోరారు.

నేడు దొర్లసురవరంలో..

మాడుగుల: దొర్లసురవరంలో ఆదివారం మోద కొండమ్మ పండగ ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు నేల వేషాలు ప్రదర్శించనున్నారు. ఈ పండగను విజయవంతం చేయాలని ఎంపీటీసీ శ్రీనాథు సూర్యకాంతం కోరారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు


ప్రిన్సిపాల్ చిన్నమ్మలు

కె.కోటపాడు:కింతాడ కేజీబీవీలో 2024–25 విద్యా సంవత్సరానికిగాను బాలికల ప్రవేశాలకు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.చిన్నమ్మలు శనివారం తెలిపారు. ఆరో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు, 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీ సీట్లుకు వచ్చే నెల 11వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీట్లు పొందిన విద్యార్థినుల సెల్‌ఫోన్లకు సమాచారం పంపిస్తామన్నారు.

హిందీ పరీక్షలో శతశాతం ఉత్తీర్ణత


ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

బుచ్చెయ్యపేట: దక్షిణ భారతదేశ హిందీ పరీక్షలో వడ్డాది విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్‌కు చెందిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ సభ్యులు గత నెలలో నేషనల్ టాలెంట్ పాఠశాలలో ప్రాథమిక, మాధ్యమ, రాష్ట్ర భాష పరీక్షలు నిర్వహించారు. వడ్డాది నుంచి 40 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇలాంటి పరీక్షలకు హాజరవడం వల్ల జాతీయ స్థాయిలో రాణిస్తారని ప్రిన్సిపాల్ వి.వి. రామరాజు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

వైభవంగా గావు పండగ


పందిరికి వేలాడదీసిన పండ్లు, కొబ్బరిబొండాలు, అరటిగెలలు, చీరలు

కె.కోటపాడు: గొల్లలపాలెంలో పోతురాజు స్వామి గావు పండగను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా పోతురాజు స్వామి పందిరికి కొబ్బరి, అరటి గెలలతో పాటు చీరలు, నగదు, పండ్లు తదితర వస్తువులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వీటి కోసం సాయంత్రం దోపిడీ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

బాధ్యతగా పనిచేయాలి

నాతవరం: కోడ్ ముగిసేంతవరకు రాజకీయ పార్టీల గుర్తులు, జెండాలు, ఫ్లెక్సీలు కనిపిస్తే సచివాలయ సిబ్బందే బాధ్యత వహించాలని ఎంపీడీవో జాగరపు రాంబాబు హెచ్చరించారు. గాంధీనగరం, శృంగవరం, ఎం.బి.పట్నం గ్రామ సచివాలయాలను శనివారం ఆయన తనిఖీలు చేశారు. ముందుగా ఆయా పాఠశాలల్లో మెనూ పరిశీలించారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

చీడికాడ: ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంచాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి శనివారం తెలిపారు. ఈ నెల 28 నుంచి మే 22వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ రూ.200, ఎస్సీ, ఎస్టీ రూ.150 దరఖాస్తు రుసుం చెల్లించాలన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు
పటిష్ట ఏర్పాట్లు

- నలుగురు ఏఆర్‌వోల నియామకం
- ప్రత్యేక టీంలు ఏర్పాటు
- మాడుగుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యవాణి

సాక్షి ఇంటర్వ్యూ



మాడుగుల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. రాజకీయ పార్టీలు ప్రచారంతోపాటు, ఆయా పార్టీల ఖర్చులు, నగదు, మద్యం, పంపిణీ కార్యక్రమాలుపై పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను కమిషన్ నియమించింది. మాడుగుల నియోజకవర్గంలో నలుగురు సహాయాధికారులతో పాటు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ లు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా ఎం.రాజాతోపాటు ఇతర ఎన్నికల అధికారులను నియమించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాడుగుల ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి జి.వి సత్యవాణి శనివారం సాక్షితో మాట్లాడారు.

సభలు, సమావేశాలు, ఇతర ప్రచారాలు సంబంధించి అభ్యర్థులు సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్నికలకు సంబంధించి మాడుగుల తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ పూర్ణయ్యను నియమించారు. అనుమతులు సంబంధించి ఏఆర్‌వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 18 నుంచి ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తుంది. అప్పటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అభ్యర్థుల ప్రచార ఖర్చులు 18వ తేదీ ముందు ఆయా పార్టీల ఖాతాల లోని, 18 తర్వాత అభ్యర్థులు ఖాతాలలో నమోదు చేస్తారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు లెక్కించుటకు అవసరమైన సిబ్బందిని సిద్ధం చేశాం. నియోజకవర్గంలో 58 సమస్యాత్మక కేంద్రాలున్నాయి. ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూటర్ సెంటరుగా మాడుగుల పట్టణంలోని ఆర్‌సీఎం బాలికోన్నత పాఠశాలను ఏర్పాటు చేశాం. అదే కేంద్రాన్ని ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లుగా ఉపయోగించనున్నాం.

ఈ ఏడాది నుంచి హోమ్ ఓటింగ్ విధానం..

ఈ ఏడాది నుంచి హోమ్ ఓటింగ్ విధానం అమలులోకి వచ్చింది. దివ్యాంగులు, 85 ఏళ్ల దాటిన వృద్ధులు ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికలు కమిషన్ కల్పించింది. వీరు 12డీ ఫారం దగ్గర్లో బూత్ లెవల్ ఆఫీసర్‌కు అందజేయాలి. వారు ఓటు వేసేందుకు బ్యాలెట్ పత్రం బాక్స్ పోలీసు ఎస్కార్టుతో వారి ఇంటికి పంపిస్తాం.

నియోజకవర్గంలో ఎన్నికల వివరాలు

మొత్తం ఓటర్లు 1,87,336	పురుషులు 91,332
థర్డ్ జెండర్ 11	స్త్రీలు 95,993
ఏఆర్వోలు 4	మొత్తం పోలింగ్ కేంద్రాలు 235
ఫ్లయింగ్ స్క్వాడ్స్ 9	సెక్టారు ఆఫీసరులు 24
పోలింగ్ ఆఫీసర్లు 253	రూట్ ఆఫీసర్లు 24
సమస్యాత్మక కేంద్రాలు 58	80 నుంచి 89 ఏళ్ల మధ్య వయసు ఓటర్లు 1,680
90 నుంచి 99 ఏళ్ల మధ్య వయసు ఓటర్లు 110	

➡ ఫ్లెక్సీలు ర్యాలీలు, సభలు సమావేశాలు ఇతర ప్రచారాలకు సంబంధించి అభ్యర్థులు సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు

➡ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూటర్ సెంటరుతో పాటు ఈవీఎంలు భద్రపరచడం కోసం మాడుగుల ఆర్‌సీఎం హైస్కూల్‌ను ఎంపిక చేశాం. రిసెప్షన్ కేంద్రంగా అనకాపల్లి మండలం శంకరం గ్రామంలోని ఫ్యూచర్ వరల్డ్ స్కూల్‌ను కేటాయించారు.

వడ్డాది వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు


వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు


ధ్వజ స్తంభం వద్ద భక్తుల రద్దీ

బుచ్చెయ్యపేట: వడ్డాది వేంకటేశ్వరస్వామి 151వ కల్యాణ మహోత్సవాల్లో భాగంగా నాల్గో రోజు భక్తులు పోటెత్తారు. స్వామివారికి ఇష్టదైవమైన రోజు శనివారం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చి దర్శించుకున్నారు. ఆలయం చుట్టూ బారీకేడ్ల తోపాటు ధ్వజ స్తంభం, మండపం వద్ద భక్తులు గంటల కొద్దీ క్యూలో బారులు తీరారు. మెట్ల మార్గం, గుడి వెనకాల సిమెంటు రోడ్ల గుండా వెళ్తూ భక్తులు గోవింద నామస్మరణతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. వందలాది మంది భక్తులు తలనీలాలు సమర్పించి స్వామి వారిపై భక్తిని చాటుకున్నారు. స్థానిక వేంకటేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు ఉచితంగా ఉదయం, రాత్రి భోజన వసతి కల్పించారు. మంచినీటి సరఫరా, భోజనాలు అందించడం, వృద్ధులకు దగ్గరుండి దర్శనాలు కల్పించేలా సేవా కార్యక్రమాలు చేశారు. రాత్రికి ఆలయంలో ప్రత్యేక భజనలు చేశారు. పలువురు నాయకులు, అధికారులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉంది

కొప్పుల వెలమ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ



రోలుగుంట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలిచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండో సారి ముఖ్యమంత్రి అవుతారని కొప్పుల వెలమ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ టి.వి.రమణ అన్నారు. శనివారం తన స్వగ్రామంలో మాట్లాడుతూ ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉందన్నారు. సింహం సింగల్‌గా వస్తుందన్నారు. ప్రజల పక్షాన ఉండి వారి కోసం పనిచేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్ని పార్టీలు కలసినా, ప్రజలకు ఎన్ని మాయమాటలు చెప్పినా ఎన్నికల వరకేనని, ఆ తర్వాత వారి ఛాయలే కనిపించవన్నారు. ప్రధానంగా అన్ని వర్గాలు, కులాలు, పార్టీ భేదం లేకుండా సంక్షేమాలు అమలు చేస్తున్న జగన్‌పై ప్రజలకు ఎనలేని విశ్వాసం ఉందన్నారు. చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా కరణం ధర్మశ్రీ భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఆర్వోను కలిసిన ఎమ్మెల్యే గణేష్


ఎన్నికల రిటర్నింగ్ అధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్.వి.జయరాంను శనివారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల విధి విధానాలను ఆర్వోను అడిగి తెలుసుకున్నారు. నియమ, నిబంధనలను రాజకీయ పార్టీలకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే తాజా సమాచారం ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు తెలియజేయటం ద్వారా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ర్యాలీలు, సభల అనుమతులు సకాలంలో ఇచ్చేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా తమ కార్యకలాపాలు ఉంటాయని ఆర్వో దృష్టికి తీసుకెళ్లారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వార్డు మెంబరు


పైడిరత్నం, మచ్చిరాజులకు పార్టీ కండువా వేసి స్వాగతిస్తున్న జెడ్పీటీసీ విజయశ్రీకాంత్

చోడవరం: ఇతర పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. చోడవరం మేజర్ పంచాయతీ వార్డు మెంబరు, తెలుగుదేశం పార్టీ నాయకురాలు బైలపూడి పైడిరత్నం, ఆమె భర్త మచ్చిరాజు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్ సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకే అందిస్తున్నారని, ఆయన సేవలో తన వంతు కృషి చేయాలన్న ఆశయంతో పార్టీలో చేరినట్టు వార్డు మెంబరు పైడిరత్నం చెప్పారు. ఈ సందర్భంగా విజయశ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో మేలు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క వైఎస్సార్‌సీపీయే అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రజల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. వారిని తిరిగి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలంతా కలిసి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు బైండోవర్


బైండోవర్ చేసిన వారికి ఎన్నికల నిబంధనలు వివరిస్తున్న తహసీల్దార్ రమేష్‌కుమార్

నాతవరం: సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండేందుకే ముందస్తుగా బైండోవర్ చేయడం ఉద్దేశమని తహసీల్దార్ ఎన్. రమేష్‌కుమార్ తెలిపారు. మండలంలో కొన్ని పంచాయతీలకు చెందిన పలువురిని బైండోవర్ చేసి శనివారం పోలీసులు తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నిబంధనలు ఉల్లంఘించిన వారిని అరెస్టు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. ముఖ్యంగా పోలింగ్ ముగిసేంతవరకు డబ్బులు, గిఫ్ట్ ఆర్టికల్స్, మద్యం పంపిణీ చేయొద్దన్నారు. స్క్వాడ్ బృందాల పర్యవేక్షణ నిత్యం ఉంటుందన్నారు. ఎస్‌ఐ రామారావు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే టీడీపీ అభ్యర్థి దుష్ప్రచారం

- తప్పుడు సర్వేలతోనే రాజుకు టికెట్
- జెడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు దొండా రాంబాబు


సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

బుచ్చెయ్యపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు మరలా రాష్ట్రంలో తమ వైఎస్సార్‌సీపీని గద్దెనెక్కిస్తారని, చోడవరం అభ్యర్థి కరణం ధర్మశ్రీపై ఓడిపోతానన్న భయంతో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని జెడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు దొండా రాంబాబు విమర్శించారు. శనివారం సాయంత్రం వడ్డాదిలో తన వ్యవసాయ క్షేత్రంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఏఎంసీ చైర్మన్ ఏడుకవాక సత్యారావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, చోడవరం, బుచ్చెయ్యపేట మండల అధ్యక్షులు డీవీఆర్, జోగా కొండబాబులతో కలిసి ఆయన మాట్లాడారు. నిన్నటి వరకు టీడీపీలో టికెట్ కోసం కుమ్ములాడుకున్నారని ఆరోపించారు. ఆ పార్టీ అధినేతకు తప్పుడు సర్వేలు పంపించి టికెట్ తెచ్చుకున్నాడని రాజు వైఖరిని దుయ్యబట్టారు. టికెట్ వచ్చిన తర్వాత నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ గూనూరు మల్లునాయుడు దూరంగా ఉండటంతో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు. విశాఖలో, వడ్డాదిలో తలుపులు వేసుకుని ఉన్న టీడీపీ నాయకుల్ని బుజ్జగించి వారితో ధర్మశ్రీపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. 20 ఏళ్లుగా గ్రానైటు క్వారీలను, లారీలను నడిపి ఈ ప్రాంతంతో బ్రిడ్జిలు, రోడ్లను పాడు చేసి కూల్చేసిన ఘనత టీడీపీ మాజీ ఎమ్మెల్యే రాజుదే అన్నారు. బినామీ పేర్లతో క్వారీలు నిర్వహిస్తున్నాడని ఆరోపించారు. గత టీడీపీ హయాంలో చేయలేని అభివృద్ధిని తమ ప్రభుత్వంలో విప్ కరణం ధర్మశ్రీ చేసి చూపించారన్నారు. నియోజకవర్గంలో జల జీవన్ మిషన్ కింద రూ.158 కోట్లతో ఇంటింటి కుళాయి తాగునీరు, 2,400 ఇళ్ల మంజూరు, 10 కొత్త పంచాయతీలు ఏర్పాటు, 11 గ్రామాలకు రోడ్లు వేయించడమే కాక ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి, కేబీ రోడ్డు, ఆర్టీ రోడ్డు, పీఎస్ పేట రోడ్డు, గవరవరం బ్రిడ్జి పూర్తి, కేజీబీవీ, డిగ్రీ కాలేజీ అభివృద్ధి, కాలేజీలో వాకింగ్ ట్రాక్, రూ.98 కోట్లతో చోడవరం, బుచ్చెయ్యపేటకు తాగునీరు అందించే పథకం, తదితర పనులు చేశారన్నారు. టీడీపీ హయాంలో నీరు – చెట్టు పథకంతో కోట్లాది రూపాయలు దోచుకున్నారని, తమ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులకు రైతు భరోసాతో పాటు పలు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంతోపాటు చోడవరంలో వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందన్నారు. విప్ ధర్మశ్రీపై తప్పుడు ఆరోపణలు చేస్తే టీడీపీ అభ్యర్థి రాజుకు తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని హెచ్చరించారు.

వ్యవసాయాభివృద్ధికి కృషి చేయండి


సర్టిఫికెట్లతో శిక్షణ పొందిన యువకులు

బుచ్చెయ్యపేట: విద్యార్థులు శిక్షణ ద్వారా నేర్చుకున్న నైపుణ్యాన్ని రైతులు, వ్యవసాయాభివృద్ధి చెందేలా కృషి చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. రాజ్‌కుమార్ తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై వారం రోజులుగా కొండెంపూడి కేవీకేలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ముగింపు సందర్భంగా గ్రామీణ యువతకు శనివారం ఆయన సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. వ్యవసాయ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని, అభ్యుదయ రైతులుగా, వాణిజ్య వ్యవస్థాపకులుగా ఎదగాలని శాస్త్రవేత్తలు సత్తిబాబు, కిశోర్‌కుమార్, సౌజన్య, బాబు సూచించారు.

భగత్‌సింగ్ పోరాటం స్ఫూర్తిదాయకం


భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దేముడు, నాయుడుబాబు

కె.కోటపాడు: స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ పాత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సీపీఎం మండల కార్యదర్శి యర్రా దేముడు తెలిపారు. శనివారం ఎ.కోడూరులో భగత్‌సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేముడు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో వీరోచితంగా పోరాడి తన ప్రాణాలను తృణప్రాయంగా వదులుకున్నారన్నారు. బ్రిటిష్ వారు ఏమి కావాలని భగత్‌సింగ్‌ను కోరితే దేశం వదిలి వెళ్లాలని చెప్పిన ధైర్యశాలి అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రొంగలి ముత్యాలనాయుడు, నాయుడుబాబు, లెక్కల సీతారాం, జోగి, పాతయ్య పాల్గొన్నారు.

క్షయపై అవగాహన ర్యాలీ


అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

నర్సీపట్నం: ప్రపంచ టీబీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రి టీబీ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ అనుషా మాట్లాడుతూ టీబీ నివారణకు ఆరోగ్య శాఖ కృషి చేస్తుందన్నారు. టీబీ వ్యాధికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పూర్తిస్థాయిలో వైద్యం లభిస్తుందన్నారు. టీబీ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆస్పత్రుల్లో వైద్యులను సంప్రదించి కోర్సు వాడినట్లయితే నయమవుతుందన్నారు. టీబీని అంతం చేయటమే మన ముందున్న లక్ష్యమన్నారు. వేములపూడి, బలిఘట్టం, బొడ్డుపల్లి, బొంతువీధి ఆస్పత్రుల పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ మండల అనుబంధ కమిటీల అధ్యక్షులు వీరే..

మాడుగుల నియోజకవర్గ కమిటీలకు..

చోడవరం: వైఎస్సార్‌సీపీ మండల స్థాయి అనుబంధ కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి అన్ని అనుబంధ కమిటీలకు అధ్యక్షులు నియమితులయ్యారు. మహిళా కమిటీ అధ్యక్షురాళ్లుగా బలిరెడ్డి నాగమణి (చోడవరం), భావిశెట్టి వరలక్ష్మి (బుచ్చెయ్యపేట), లేగ ఉమాదేవి (రావికమతం), రొంగలి వరహాలమ్మ (రోలుగుంట), రైతు విభాగం అధ్యక్షులుగా శానాపతి సత్యారావు (చోడవరం), తమరాన రమణ (బుచ్చెయ్యపేట), ఎల్లపు సన్యాసినాయుడు (రావికమతం), నక్కా రమణ (రోలుగుంట), బీసీ సెల్ అధ్యక్షులుగా బుద్ద గంగరాజు (చోడవరం), పల్లా పోలునాయుడు (బుచ్చెయ్యపేట), రొంగలి రామకృష్ణ (రావికమతం), చిటికెల వెంకటరామ సత్యనారాయణ (రోలుగుంట), ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నడుపూరి దేముడు (చోడవరం), సీరా అర్జున (బుచ్చెయ్యపేట),కోన లోవరాజు (రావికమతం), పెట్లా క్రాంతి (రోలుగుంట), మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ బాబ్జి (చోడవరం), షేక్ రహమాన్ (బుచ్చెయ్యపేట), గుమ్మాల గణేష్ (రావికమతం), షేక్ బాజీ హర్షద్ అలి (రోలుగుంట), స్టూడెంట్ వింగ్ అధ్యక్షులుగా దొడ్డి ప్రసాద్, సీతా సంతోష్ (బుచ్చెయ్యపేట), గట్రెడ్డి రాజు (రావికమతం), మడ్డు శివ (రోలుగుంట), వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షులుగా సూరిశెట్టి నాగదుర్గ గోవింద(చోడవరం), నాగ అప్పారావు (బుచ్చెయ్యపేట), గొర్లె రవికుమార్ (రావికమతం), పెదిరెడ్ల శివ (రోలుగుంట) నియమితులయ్యారు.

మాడుగుల నియోజకవర్గ కమిటీలకు..

మాడుగుల: వైఎస్సార్‌సీపీ మండల స్థాయి అనుబంధ కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గంలో మూడు మండలాలకు సంబంధించి అన్ని అనుబంధ కమిటీలకు అధ్యక్షులుగా నియమితులయ్యారు. మహిళా విభాగం అధ్యక్షురాళ్లుగా కుంచా కుమారి(చీడికాడ), గొంగలి నారాయణమ్మ(దేవరాపల్లి), పైలా అమ్మాజీ (కె. కోటపాడు), రైతు విభాగం అధ్యక్షులుగా పరువాడ నాయుడు(చీడికాడ), అన్నం రామునాయుడు(దేవరాపల్లి), బర్ల అర్జున(కె. కోటపాడు), బీసీ సెల్ అధ్యక్షులుగా ఒబ్బల రెడ్డి దేవుడు నాయుడు(చీడికాడ), కిల్లాన వెంకటరమణ(దేవరాపల్లి), బూమిరెడ్డి ఈశ్వరరావు(కె. కోటపాడు), ఎస్సీ సెల్ అధ్యక్షులుగా తాడి వెంకటరమణ(చీడికాడ), వేచలపు గంగాధరరావు(దేవరాపల్లి), ఈర్లి అచ్చిబాబు(కె. కోటపాడు), ఎస్టీ సెల్ అధ్యక్షులుగా కిముడు రాజేశ్వరి(చీడికాడ), ఉగ్గిన దేముళ్లు(దేవరాపల్లి), గొర్లి దేముడు(కె. కోటపాడు), మైనారిటీ సెల్ అధ్యక్షులుగా షేక్ పెదబాబ్జి(చీడికాడ), షేక్ అప్ప సాహెబ్(దేవరాపల్లి), షేక్ దుర్గా సాహెబ్(కె. కోటపాడు), స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్లుగా కామిరెడ్డి పద్మ(చీడికాడ), అనిమిరెడ్డి గోవింద్(దేవరాపల్లి), గంతకర్ల నాగరాజు(కె. కోటపాడు), పంచాయతీ రాజ్ వింగ్ ప్రెసిడెంట్లుగా కసిరెడ్డి సూర్యనారాయణ(చీడికాడ), రెడ్డి శ్రీలక్ష్మి(దేవరాపల్లి), బండారు ఈశ్వరమ్మ(కె. కోటపాడు), వైఎస్సార్ సేవాదళ అధ్యక్షులుగా పాతాళ చిన్నంనాయుడు(చీడికాడ), కందుకూరి రవి కుమార్(దేవరాపల్లి), పాటూరి వెంకటరావు(కె. కోటపాడు), పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్లుగా పంచాడ సురేష్(చీడికాడ), అనపర్తి వెంకటసాంబమూర్తి నాయుడు(దేవరాపల్లి), లగుడు కోటేశ్వరరావు(కె. కోటపాడు), వాణిజ్య విభాగం అధ్యక్షులుగా పుట్టా రామ్‌కుమార్(చీడికాడ), వి.రమేష్(దేవరాపల్లి), చల్లా సింహాచలం నాయుడు(కె. కోటపాడు), క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా గాడి ఈశ్వరరావు (చీడికాడ), గొర్ల టైటస్(దేవరాపల్లి), డాడల్ అప్పలరావు(కె. కోటపాడు), దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా పోతిన శ్రీరాంమూర్తి (చీడికాడ), గంద్రెడ్డి రాము(దేవరాపల్లి), వర్రి త్రివేణి (కె. కోటపాడు), వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా కోడిదాసు ఈశ్వరమ్మ(కె. కోటపాడు) నియమితులయ్యారు.

ఉచిత న్యాయ సహాయం


ఖైదీల వివరాలను అడిగి తెలుసుకుంటున్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి మధుసూదన్‌రావు

నర్సీపట్నం: బెయిల్ పెట్టుకునేందుకు ఆర్థిక స్థోమత లేని వారికి మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని అదనపు జూనియర్ సివిల్ జడ్జి మధుసూదన్‌రావు తెలిపారు. శనివారం ఆయన సబ్ జైల్‌ను సందర్శించారు. ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బెయిల్ పెట్టేందుకు ఆర్థిక స్థోమత లేనివారికి న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. భోజనంతోపాటు సౌకర్యాలు అందుతున్నాయా అని ఖైదీలను ఆరా తీశారు.

టీడీపీ వారికే కండువాలు కప్పడం విడ్డూరం

గొలుగొండ: గుండిపాలలో గతం నుంచి పనిచేస్తున్న తెలుగుదేశం కార్యకర్తలకే మరలా పార్టీ కండువాలు కప్పడం విడ్డూరంగా ఉందని సర్పంచ్ జాగు రాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జాగు రామకృష్ణ విమర్శించారు. శుక్రవారం రాత్రి అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ సమక్షంలో కొంతమంది కార్యకర్తలను చేర్చుకున్నారన్నారు. మర్రి రామకృష్ణ, సత్తిబాబు, రమేష్, అప్పారావు, వరప్రసాద్ చాలా సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీలో పని చేస్తున్నారన్నారు. వీరంతా వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరినట్టు ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని లేనిపక్షంలో ప్రజలు త్వరలో జరిగే ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

750 మంది బైండోవర్


ఎస్‌ఐ లక్ష్మణరావు

రావికమతం: సాధారణ ఎన్నికల్లో ఎటువంటి అల్లర్లకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు గానూ కొత్తకోట పోలీసు స్టేషన్ పరిధిలో 350 మందిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశామని ఎస్‌ఐ లక్ష్మణరావు శనివారం తెలిపారు. గత ఎన్నికల్లో అల్లర్లకు ప్రేరేపించిన వారిని, సారా కేసుల్లో పట్టుబడిన వారిని, చెడు ప్రవర్తన కలిగిన వారిని, ఇరు పార్టీలకు చెందిన కొంత మంది నాయకులను 6 నెలల పాటు రూ.50 వేల బాండుపై బైండోవర్ చేసినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా రావికమతం స్టేషన్ పరిధిలో 400 మందిని బైండోవర్ చేసినట్టు ఎస్‌ఐ ధనంజయ్‌నాయుడు శనివారం తెలిపారు.